నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**దలైలామాకు పీవీ అవార్డు**

ప్రపంచ శాంతి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న ప్రముఖ బౌద్ధ గురువు దలైలామా ప్రతిష్ఠాత్మక 'పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డు'ను మే 8న అందుకున్నారు. పీవీ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆలిండియా యాంటీ టెర్రరిస్ట్ ఫ్రంట్ చైర్మన్ మణీందర్ జీత్ సింగ్, పీవీ మనుమడు పీవీఆర్ కశ్యప్ ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డును గతంలో సబర్మతి ఆశ్రమానికి, రతన్ టాటాకు ఇవ్వగా మూడోసారి దలైలామాకు ఇచ్చారు.

nipuna
Every Wednesday Free Supplement
03.
26 జూన్ 2024
పేజీలు 8

# 'తెలంగాణ గప్ చుప్ డాట్ కామ్'ను ఎవరు ఏర్పాటు చేశారు?

జూన్ 12వ పేజీ తరువాయి

## గ్రూప్స్ ప్రత్యేకం

## తెలంగాణ ఉద్యమం

**175. కింది వాటిని జతపర్చండి.**
ఎ. గిది తెలంగాణ 1. డీ సత్యనారాయణ
బి. తెలంగాణ మార్చ్ 2. కే దిలీప్
సి. జలసాధన సమితి 3. కార్టూనిస్ట్ శేఖర్
డి. ఎ రిబ్యూటల్ టు విశాలాంధ్ర గోబెల్స్ ప్రాపగాండ 4. పిట్టల రవీందర్
1) ఎ-3, బి-2, సి-1, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-4, బి-1, సి-3, డి-2

**176. కింది అంశాల్లో సరికానిది గుర్తించండి?**
1) 1997లో అసెంబ్లీలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను గణాంకాలతో సహా వివరించింది- టీ జీవన్‌రెడ్డి
2) టీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన జనజాగరణ సేనకు చీఫ్ కమాండర్‌గా వ్యవహరించినది- ఉమాకాంత్
3) తెలంగాణ నగారా సమితిని ఏర్పాటు చేసినది- దేవేందర్ గౌడ్
4) తెలంగాణ ప్రాంతీయ బోర్డును రద్దు చేసింది- ఎన్‌టీఆర్ ప్రభుత్వం

**177. కింది అంశాలను గమనించండి.**
ఎ. 'దోఖా తిన్న తెలంగాణ' సదస్సు అని భువనగిరి సభకు గల మరొక పేరు
బి. సాగునీరు, విద్యుత్ రంగాల్లో జరుగుతున్న అన్యాయాల గురించి భువనగిరి సభలో ప్రసంగించినది- గాదె ఇన్నయ్య
సి. భువనగిరి సభలో 1/70 చట్టాన్ని కచ్చితంగా/ పటిష్టంగా అమలు చేయాలని తీర్మానం చేశారు
డి. తెలంగాణ మహాసభలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తీర్మానంతో పాటు 26 డిమాండ్లతో 'సూర్యాపేట డిక్లరేషన్'ను వీ ప్రకాశ్ ప్రవేశ పెట్టారు
**పై వాటిలో ఏవి సరికానివి గుర్తించండి?**
1) ఏదీ సరికాదు 2) బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, డి

**178. తెలంగాణ ఐక్య వేదికలో భాగస్వామ్యంగా లేనివి గుర్తించండి?**
ఎ. తెలంగాణ మహాసభ బి. టీఆర్ఎస్
సి. బీజేపీ డి. టీడీపీ
1) డి 2) ఎ, డి
3) బి, సి, డి 4) ఎ

**179. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. కాళోజీ నారాయణ రావు- జన తెలంగాణ అనే మాసపత్రిక ఆవిష్కరణ సందర్భంగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చావో బతుకో తేల్చుకోవాలి
బి. తెలంగాణ కళా సమితి అధ్యక్షుడు- జహంగీర్
సి. తెలంగాణ విద్యార్థుల వేదిక 1998లో కాశీం అధ్యక్షతన ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పడింది
డి. తెలంగాణ జనసభ కన్వీనర్- ఆకుల భూమయ్య
1) ఎ, బి, డి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి, డి

**180. కింది వాటిని జతపర్చండి.**
ఎ. సింహగర్జన సభ 1. నల్లగొండ
బి. ప్రజాగర్జన సభ 2. ఖమ్మం
సి. సమర శంఖారావం సభ 3. కరీంనగర్
డి. తెలంగాణ ఆత్మగౌరవ సభ 4. సిద్దిపేట
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1




**181. ఉద్యోగ సంఘాలకు అధ్యక్షులుగా పని చేసిన వారిని జతపర్చండి.**
ఎ. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 1. స్వామిగౌడ్
బి. తెలంగాణ ఉద్యోగుల సంఘం 2. శ్రీనివాస్ గౌడ్
సి. తెలంగాణ ఉద్యోగుల ఐక్యకార్యాచరణ కమిటీ 3. సీ విఠల్
డి. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 4. దేవీప్రసాద్
1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**182. కింది వాటిని జతపర్చండి.**
ఎ. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ 1. విమలక్క
బి. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ 2. తేజావత్ బెల్లయ్య నాయక్
సి. ప్రజాసంఘాల జేఏసీ వైస్ చైర్మన్ 3. ప్రొ. కేశవరావ్ జాదవ్
డి. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కో చైర్మన్ 4. ప్రొ. ఇ. తిరుమలి
1) ఎ-2, బి-1, సి-4, డి-3 2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-1, బి-2, సి-3, డి-4

**183. కింది వాటిలో సరిగా జతకానిది గుర్తించండి.**
1) సామిడి జగన్ రెడ్డి- ఇతిహాసం మా చేతిలో కుక్క పిల్ల
2) పరవస్తు లోకేశ్వర్- సలాం హైదరాబాద్
3) సంగిశెట్టి శ్రీనివాస్- వస్త్రం 4) ముదిగంటి సుజాత రెడ్డి- మత్తడి

**184. జతపర్చండి.**
ఎ. తెలంగాణ కాంగ్రెస్ సమితి 1. వేనేపల్లి పాండురంగారావు
బి. తెలంగాణ సంఘర్షణ సమితి 2. రాజారాం యాదవ్
సి. తెలంగాణ విద్యార్థి సంఘం 3. తేజావత్ బెల్లయ్య నాయక్
డి. తెలంగాణ మట్టి మనుషుల వేదిక 4. కొండా లక్ష్మణ్ బాపూజీ
1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3 4) ఎ-3, బి-4, సి-1, డి-2

**185. కింది వాటిలో సరిగా జతపరచనిదాన్ని గుర్తించండి.**
1) జలసాధన సమితి- దుశ్చర్ల సత్యనారాయణ
2) ఓయూ ఫోరం ఫర్ తెలంగాణ- ప్రొ. లక్ష్మణ్
3) టువర్డ్స్ ఏ హిస్టరీ ఆఫ్ తెలంగాణ మూవ్‌మెంట్- కేశవరావు జాదవ్
4) తెలంగాణ ఎంప్లాయీస్ అండ్ జాబ్ ఆపర్చునిటీస్: డైమెన్షన్స్ ఆఫ్ డిస్క్రిమినేషన్- ప్రొ. జయశంకర్

**186. తెలంగాణ ఐక్యవేదికలోని స్టీరింగ్ కమిటీ సభ్యులు, వారికి సంబంధించిన వాటితో జతపర్చండి.**
ఎ. రాపోలు ఆనంద భాస్కర్ 1. కేయూ మాజీ వైస్ చాన్స్‌లర్
బి. భూపతి కృష్ణమూర్తి 2. తెలంగాణ బహుజన పోరాట సమితి
సి. ప్రొ. జయశంకర్ 3. తెలంగాణ ప్రగతి వేదిక కన్వీనర్
డి. తేజావత్ బెల్లయ్య నాయక్ 4. తెలంగాణ ప్రజా సమితి
1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-2, బి-4, సి-1, డి-3 4) ఎ-3, బి-4, సి-2, డి-1

**187. తెలంగాణ ఐక్యవేదిక (1997)లో భాగస్వామ్య సంస్థలను గుర్తించండి.**
ఎ. తెలంగాణ ముక్తి మోర్చా
బి. తెలంగాణ లాయర్స్ ఫోరం
సి. తెలంగాణ రాష్ట్ర సాధన సమితి
డి. తెలంగాణ జనపరిషత్
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి
3) బి, డి 4) ఎ, సి, డి

**188. కింది వాటిలో సరైన జతను గుర్తించండి.**
ఎ. లడాయి- డా. పసునూరి రవీందర్
బి. ముద్దెర- డా. ముదిగంటి సుజాత రెడ్డి
సి. ముళ్లపొదలు- అంపశయ్య నవీన్
డి. మా పంతులు- డా. పీ యశోదా రెడ్డి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, డి 4) బి, సి

**189. విద్యార్థి సంఘాలు, సంబంధిత అంశాలతో జతపర్చండి.**
ఎ. తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ 1. తెలంగాణ జనసభ అనుబంధ సంస్థ
బి. తెలంగాణ విద్యార్థి వేదిక 2. వీరగోని చైతన్య గౌడ్
సి. తెలంగాణ ఐక్యవిద్యార్థి సంఘం 3. జంజర్ల రమేష్ బాబు
డి. తెలంగాణ స్టూడెంట్స్ ఫ్రంట్ 4. పీ శంకర్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**190. భువనగిరి (1997)లో వివిధ మేధావులు ప్రసంగించిన అంశాల్లో సరికాని జతను గుర్తించండి.**
1) విద్య, వైద్య రంగం- ప్రొ. జయశంకర్
2) భాషా సంస్కృతి మీడియా- ప్రొ. కేశవరావు జాదవ్
3) తెలంగాణ ఉద్యమం అవగాహన- గద్దర్, వెంకటేశ్వర్లు
4) సాంఘిక సంక్షేమ రంగం- ప్రొ. ఘంటా చక్రపాణి

**191. కింది వాటిని సరైన క్రమంలో కాలానుగుణంగా అమర్చండి.**
ఎ. తెలంగాణ మహాసభ
బి. తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు
సి. వరంగల్ డిక్లరేషన్
డి. భువనగిరి సభ
1) బి, డి, ఎ, సి 2) డి, ఎ, సి, బి
3) డి, ఎ, బి, సి 4) డి, బి, ఎ, సి

**192. కింది ఉద్యోగ సంఘాలను కాలానుక్రమంలో అమర్చండి.**
ఎ. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం
బి. తెలంగాణ ఉద్యోగుల సంఘం
సి. తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్- కేఆర్ ఆమోస్
డి. తెలంగాణ ఐటీ ఫోరం
1) ఎ, బి, సి, డి 2) సి, బి, ఎ, డి
3) డి, సి, బి, ఎ 4) సి, ఎ, బి, డి

**193. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు- 2013 గురించి సరికానిది గుర్తించండి.**
1) లోక్‌సభలో 2014, ఫిబ్రవరి 18న ఆమోదం
2) 2014, ఫిబ్రవరి 20న రాజ్యసభలో ఆమోదం
3) కేంద్ర ప్రభుత్వం గెజిట్ 2014, మార్చి 1
4) 2014, జూన్ 2న 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**194. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
ఎ. తెలంగాణ గప్ చుప్ డాట్ కామ్- తిరుపతి రావు
బి. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం- కత్తి వెంకటస్వామి, మురళీ మనోహర్
సి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మహత్య చేసుకున్న తొలి న్యాయవాది- ఎం రాజేందర్ రెడ్డి
డి. 'యమలోకంలో తెలంగాణ' సినిమా- రసమయి బాలకిషన్
1) ఎ, బి 2) సి, డి
3) ఎ 4) సి

**195. కింది వాటిలో సరిగా జతపరచనిది గుర్తించండి.**
1) తెలంగాణ చరిత్ర పుస్తకం- సుంకిరెడ్డి నారాయణ రెడ్డి
2) తెలంగాణ మార్చ్ పుస్తకం- పిట్టల రవీందర్
3) తెలంగాణ హిస్టరీ సొసైటీ కన్వీనర్- తడకమళ్ల వివేక్
4) తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్ పుస్తకం- ప్రొ. కోదండరాం

**196. కింది సంఘటనలను కాలానుక్రమంలో అమర్చండి.**
ఎ. 610 జీవోపై గిర్‌గ్లానీ కమిషన్ ఏర్పాటు
బి. 610 జీవో అమలుకు ఉత్తమ్‌కుమార్ కమిటీ
సి. కేసీఆర్ ఢిల్లీకి వెయ్యి కార్ల యాత్ర
డి. టీఆర్ఎస్ పార్టీ మొదటి ఆవిర్భావ దినోత్సవ సభ (నల్లగొండ)
1) ఎ, బి, సి, డి 2) డి, ఎ, బి, సి
3) ఎ, డి, బి, సి 4) ఎ, డి, సి, బి

**197. కింది వాటిని కాలానుక్రమంలో అమర్చండి.**
ఎ. తెలుగు దేశం పార్టీ తెలంగాణకు అనుకూలమని ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ పంపింది
బి. రాష్ట్రపతి అబ్దుల్ కలాం పార్లమెంట్ ఉభయ సభల ఉపన్యాసంలో తెలంగాణ అంశాన్ని ప్రస్తావించారు
సి. కేంద్ర మంత్రులుగా ఉన్న కేసీఆర్, ఆలె నరేంద్ర రాజీనామా చేయడం
డి. గద్దర్ తెలంగాణ ప్రజాఫ్రంట్‌ను ఏర్పాటు చేశారు
1) బి, ఎ, సి, డి 2) ఎ, బి, సి, డి
3) బి, డి, సి, ఎ 4) బి, సి, ఎ, డి

**198. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
1) దేశంలో 28వ రాష్ట్రంగా తెలంగాణ 2014, జూన్ 2న ఏర్పాటు
2) ఆంటోని కమిటీ- విభజన కమిటీ
3) టీ జేఏసీ (రాజకీయ జేఏసీ) సడక్ బంద్ కార్యక్రమ నిర్వహణ (2013)
4) సేవ్ ఆంధ్రప్రదేశ్ సభ ఎల్‌బీ స్టేడియంలో జరిగింది

**199. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. తెలంగాణ ఐక్యవేదిక కార్యాలయంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జలదృశ్యం ఉండేది
బి. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ (టీఆర్ఎస్)ని కొండా లక్ష్మణ్ బాపూజీ జలదృశ్యంలో ఏర్పాటు చేశారు
1) బి 2) ఎ
3) ఏదీకాదు 4) ఎ, బి

**200. జతపర్చండి.**
ఎ. ఫోరం ఫర్ ఫ్రీడం ఎక్స్‌ప్రెషన్ సభ 1. 1997
బి. తెలంగాణ శాసన సభ్యుల ఫోరం 2. 1990-93
సి. తెలంగాణ స్టూడెంట్స్ ఫ్రంట్ 3. 1998
డి. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ 4. 1988
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-4, బి-2, సి-3, డి-1

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 175-3, | 176-3, | 177-4, | 178-3, |
| 179-4, | 180-3, | 181-2, | 182-3, |
| 183-4, | 184-2, | 185-4, | 186-2, |
| 187-1, | 188-1, | 189-4, | 190-2, |
| 191-3, | 192-4, | 193-3, | 194-4, |
| 195-4, | 196-4, | 197-4, | 198-1, |
| 199-4, | 200-1. | | |

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్

